క్లుప్తంగా

వైఎస్ఆర్ సీపీ నాయకుడికి ఘననివాళి



నివాళులర్పిస్తున్న ఆర్కే సెల్వమణి, రాంప్రసాదరెడ్డి

నగరి: వైఎస్ఆర్ సీపీ రూరల్ మండల మాజీ కన్వీనర్ కొణిదెల సుదర్శన్‌నాయుడు భౌతిక కాయానికి వద్ద మాజీ మంత్రి ఆర్కే రోజా భర్త ఆర్కే సెల్వమణి, సోదరుడు వై.రాంప్రసాద్ రెడ్డి నివాళులర్పించారు. ఆదివారం మేళపట్టు గ్రామానికి వెళ్లిన వారు సుదర్శన్ నాయుడు భౌతిక కాయంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఆయన ఇద్దరు కుమార్తెలు, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తమ పార్టీ తరపున అండగా ఉంటామన్నారు. వారి వెంట నాయకులు బీడీ భాస్కర్, రమేష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్యామ్‌లాల్, బాబు, రవికుమార్, మోహన్, సుబ్రమణ్యం, చంద్రారెడ్డి, హరి, నాగవేలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాకు చిక్కిన దొంగలు



సీసీ కెమెరాలో చోరీ దృశ్యాలు

నగరి: బేరివీధిలోని సన్నిధి వినాయకస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగిన సంగతి విదితమే. ఈ చోరీకి పాల్పడిన వ్యక్తులు సీసీ కెమెరాకు చిక్కారు. ఆలయం ఎదురుగా ఉన్న ఇంటికి అమర్చిన కెమెరాలో గుర్తుతెలియని వ్యక్తులు ఇద్దరు ఆలయం వెనక నుంచి లోపలకు ప్రవేశించడం, హుండీని పగలగొట్టి చోరీ చేయడం రికార్డ్ అయింది.దొంగలు తమ ముఖాలు కనిపించకుండా టవళ్లు మూతికి కప్పుకొని వచ్చారు. వీరిని త్వరలో పట్టుకుంటామని సీఐ విక్రమ్ తెలిపారు.

బంగారమ్మ ఆలయ హుండీ లెక్కింపు



శ్రీబంగారమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

కార్వేటినగరం: గ్రామ దేవత శ్రీబంగారమ్మ హుండీ ఆదాయం రూ.1.36 లక్షలు వచ్చినట్లు ఆదివారం ఆలయ అధ్యక్షుడు కె.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిప్పించారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారికి భక్తులు హుండీ ద్వారా సమర్పించిన ఆదాయంతో ఆలయ అభివృద్ధికి వెచ్చిస్తామని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు రంగనాథమొదలియార్, మధు, సోమశేఖర్, తులసిరామ్ తదితరులు ఉన్నారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

పుత్తూరు: డెంగీ వ్యాధిపై గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ మునివేలు సూచించారు. ఆదివారం వేపగుంట గ్రామంలో డెంగీ క్యాంపు నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజలకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గిరిజాప్రసాద్, పరమేశ్వర మంగళం పీహెచ్‌సీ డాక్టర్ నాగభూషణ్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగికి ఘననివాళి

శ్రీరంగరాజ పురం: కొత్తపల్లి మెట్ట సర్పంచ్ డి.వి.ఢిల్లయ్య సతీమణి అంగన్‌వాడీ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ వేదమణి మొదటి వర్ధంతి సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ కుతుహలమ్మ తనయుడు, వైఎస్ఆర్ సీపీ నేత హరికృష్ణ, ఆమె సమాధి వద్ద నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ విజయబాబు, రిటైర్డ్ హెచ్‌ఎం దొరస్వామి, సర్పంచ్ మార్ కొండయ్య, పవన్ ప్రసాద్, విష్ణు ప్రసాద్, బిగ్ బాస్, మైఖేల్, ఉమాపతి, సీకే బాబు, పేట ధనుంజయరెడ్డి, దేవరాజులరెడ్డి నివాళులర్పించారు.

కంటపడితే.. వెంట పడుతున్నాయి

- గ్రామాల్లో వీధి కుక్కల బెడద
- చిన్నారులు, వృద్ధులు, మేకలు, కోళ్లపై దాడులు
- పట్టించుకోని అధికారులు



శ్రీకావేరిరాజుపురంలో వీధి కుక్కల గుంపు



కుక్కల బెడదకు మృతి చెందిన గొర్రె పిల్లలు

పాలసముద్రం: జీడీనెల్లూరు నియోజకవర్గ వ్యాప్తంగా మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. గ్రామంలో ఏ వీధిలో చూసినా గుంపులు గుంపులుగా శునకాలు సంచరిస్తున్నాయి. రోడ్లపై, వీదుల్లో తిరుగుతూ పిల్లలు, వృద్ధులు, మేరకు, కోళ్లపై దాడులు చేస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులను వెంబడించి పరుగులు పెట్టిస్తున్నాయి. రాత్రి వేళల్లో మనుషులు కనిపిస్తే చాలు దాడి చేసి గాయపరుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో ఏదో ఒక చోట చిన్నపిలలు, వృద్ధులు, మేకలపై దాడులు చేస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి, కుక్కల బెడద నుంచి తమను రక్షించాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

రేబిస్ కుక్కల లక్షణాలు

కరిచిన ఏ కుక్క అయినా 14 రోజులపాటు లక్షణాలు పరిశీలించాలి. రేబిస్ వ్యాధి సోకిన కుక్క ఇంట్లో వారి మాట వినదు. ఇంట్లో ఆహారం సరిగా తీసకోదు. తరచూ నోటి నుంచి చొంగ కారుస్తూ ఉంటుంది. అంతేకాకుండా రెండు కాళ్ల మధ్యలో తోక ముడుచుకుంటున్న దానిని బట్టి కూడా రేబిస్ సోకిన కుక్కలా గుర్తించవచ్చు.

కుక్కకాటుపై చర్యలు

కుక్క కరిచిన మరుక్షణం ట్యాప్ వాటర్‌తో డిటర్జెంట్ సోప్(బట్టలు ఉతికే సబ్బు)తో కడగాలి. దీంతో 90 శాతం వైరస్ సోకకుండా ఉంటుంది. గాయానికి కట్టు కట్టకూడదు. రక్తం పోతుందని కట్టుకడితే వైరస్ మరింతగా వ్యాపించే ప్రమాదం ఉంది. వెంటనే డాక్టర్‌ను సంప్రదించి రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. కుక్క కరిచిన చోటు, విధానం, రేబిస్ కుక్క అయితే దానిని బట్టి ఐదు నుంచి ఏడు ఇంజక్షన్లు వేస్తారు. పిచ్చికుక్క (రేబిస్) కరిస్తే దానికి హీనోగ్లాబిన్ ఇంజక్షన్ వేయించుకోవాలి. అయితే ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఈ ఇంజెక్షన్ అందుబాటులో లేదు.

కుక్కకాటుకు వైద్యుడిని సంప్రదించాలి

సాధారణంగా చాలామందిలో వీధి కుక్క కరిస్తేనే రేబిస్ వ్యాధి సోకుతుందన్న భావన ఉంటుంది. అయితే వీధికుక్కలే కాదు పెంపుడు కుక్కలు కరిచినా రేబిస్ వ్యాధి సోకుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. ఇలా ఏ కుక్క కరిచినా వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేసుకోవాలి. లేని పక్షంలో కరిచిన ప్రదేశాన్ని బట్టి తలపై కరిస్తే మెదడు దెబ్బతిని పక్షవాతం సోకుతుంది. నాలుక, గొంతు పనిచేయకుండా ఆహారం తినే అవకాశం లేకుండా పోతుంది. నీరు చూసినా భయపడే పరిస్థితి వస్తుంది. చివరకు చికిత్సకు లొంగకుండా ప్రాణాంతకం అవుతుంది. కరిచింది మన ఇంట్లో కుక్కే కదా అన్న భావన వీడి తక్షణమే చికిత్స చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పెంపుడు కుక్కలను వీధి కుక్కలతో కలవకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి.

దూడలు, మేక పిల్లలను వెంటాడుతున్నాయి



వీధి కుక్కల భయం ఎక్కువగా ఉంది. ఎక్కడ చూసినా కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతునానయి. కొంత సేపైనా దూడలను, మేక పిల్లలను బయట వదిలేందుకు భయంగా ఉంది. ఎప్పుడు దూడలు, మేక పిల్లలపై కుక్కలు దాడులు చేస్తాయో తెలియడంలేదు. రెండు రోజుల క్రితం కోడి పుంజుని చంపేశాయి.

- షణ్ముగరెడ్డి, క్రిష్ణజమ్మపురం

పిల్లలను వదిలేందుకు భయం



పిల్లలను ఇతర పిల్లలతో కలసి ఆటలు ఆడేందుకు వీధుల్లోకి వదిలేందుకు భయంగా ఉంది. వీధి కుక్కలు ఎక్కడ కరుస్తాయోనని భయపడుతున్నాం. నెల రోజు క్రితం నా కొడుకు దర్శన్ పాఠశాలకు వెళ్లి ఇంటికి వచ్చేటప్పుడు కుక్కలు తిరగబడి కరిచేసింది. రక్తం కారుతూ ఇంటికి వచ్చాడు. పాలసముద్రం ఆస్పత్రికి వెళ్లి టీకాలు వేయించాను.

- ఆర్.గౌతమి, కన్నికాపురం, దళితవాడ

శ్రీకావేరిరాజుపురంలో వంద కుక్కలున్నాయి



మండలంలోని శ్రీకావేరిరాజుపురంలో వందకు పైగా కుక్కలు ఉన్నాయి. మా మనవరాళ్లను ఇంటి ముందు ఆడుకోవడానికి పంపించేందుకు భయంగా ఉంది. నన్ను రాత్రి వస్తున్న సమయంలో ఓ కుక్క కాళ్లపై కొరికేసింది. పలుమార్లు అధికారులకు కుక్కల బెడద నుంచి కాపాడాలని విన్నవించినా పెడచెవిన పెడుతున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అయినా స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలి.

- కె.రాజేంద్రన్, ఎస్‌కేఆర్ పురం

నిర్లక్ష్యం చేయవద్దు



కుక్క కరిచిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రందించి, వ్యాక్సిన్ వేయించుకోవాలి. అది ఏమి చేస్తుందిలే అనుకుంటే ప్రాణానికే ముప్పు తప్పదు. ఆ కుక్క పెంపుడు కుక్క అయినా, వీధి కుక్క అయినా నిర్లక్ష్యం చేయొద్దు. కనీసం ఐదు నుంచి 7 వరకు ఇంజక్షన్లు వేసుకోవాల్సిందే. నెలకు 10 నుంచి 20 వరకు కుక్కకాటుకు గురై ఆస్పత్రికి వస్తున్నారు. ఆస్పత్రిలో వ్యాక్సిన్ కొరత లేదు.

- డాక్టర్ మోహన్‌క్రిష్ణ, వైద్యాధికారి, పాలసముద్రం

చిన్నారికి ఆశీర్వాదం



చిన్నారిని ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి నారాయణస్వామి, ఇన్‌చార్జి కృపాలక్ష్మి

వెదురుకుప్పం: మండలంలోని ఆళ్లమడుగు పంచాయతీ బుచ్చిరెడ్డికండ్రిగ గ్రామంలో వైఎస్ఆర్ సీపీ సోషల్‌మీడియా వింగ్ మండల అధ్యక్షుడు దేరాజులురెడ్డి ఇంట్లో ఆదివారం నిర్వహించిన బారసాల కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి, ఇన్‌చార్జి కృపాలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీపీ నాగరాణి, మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు బట్టీ సుబ్రమణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శి రామయ్య, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు బండి హేమసుందర్ రెడ్డి, వైద్య విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కోలార్ ప్రకాష్, రైతు విభాగం మండల అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షురాలు భారతి, బొమ్మయ్యపల్లె సర్పంచ్ గోవిందయ్య, వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ లోకనాథరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, వెంకటేశ్ ఉన్నారు.

క్రికెట్ విజేత అజిత్ జట్టు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న శివ

పుత్తూరు: పట్టణ పరిధిలోని నందిమంగళం గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని గత వారం రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో అజిత్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో మణికంఠన్ టీమ్‌పై అజిత్ టీమ్ 45 పరుగుల తేడాతో గెలుపొందింది. విజేతలకు పుత్తూరుకు చెందిన ఆర్టీఐ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శివ, ఉపాధ్యక్షుడు డి.రమేష్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కృష్ణ, మధు, అయ్యప్ప, రుద్రయ్య, రవీంద్ర, రూపేష్, దినేష్ కుమార్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రప్పస్వామికి ప్రత్యేక పూజలు



పూజా సామగ్రి ఊరేగింపు

గంగాధరనెల్లూరు: మండల కేంద్రలోని గుర్రప్ప స్వామికి శాలివాహన వంశస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. శాలివాహన వంశానికి చెందిన పలు కుటుంబాల వారు కలిసి మహిళలు పూజ సామగ్రి తట్టలు, పురుషులు ఏనుగు, గుర్రపు బొమ్మలను తలపై పెట్టుకొని పంబ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా గంగాధరనెల్లూరు నుంచి అల్లియల్లమ్మ తోపు వరకు తీసుకెళ్లారు. అక్కడ అక్కగార్లు, గుర్రప్ప స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా అల్లిఎల్లమ్మ, మునీశ్వర స్వామికి పూజలు నిర్వహించి, శాలివాహన వంశస్తులు పూజల్లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పలువురు సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నారు.

గౌడ మద్యం షాపుపై దౌర్జన్యాలు అరికట్టాలి



మాట్లాడుతున్న జిల్లా గౌడ సంఘ నాయకులు

పుత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కల్లు గీత కార్మికులకు కేటాయించిన మద్యం షాపులపై అగ్రవర్ణాల వారు చేస్తున్న దౌర్జన్యాలను అరికట్టాలని జిల్లా గౌడ సంఘ అధ్యక్షుడు టి.పురుషోత్తంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుత్తూరులోని గౌడ మద్యం షాపుపై గత కొద్ది రోజులుగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. సమీపంలో ఉన్న అగ్రవర్ణాల వారికి చెందిన షాపు వారు గౌడ వైన్స్ సిబ్బందిపై దాడి చేసి షాపునకు తాళాలు వేశారని ఆరోపించారు. దీనిపై స్థానిక ఎక్సైజ్, క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. దీనిపై నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. తిరుపతి నగర గౌడ సంఘ అధ్యక్షుడు కె.నారాయణస్వామిగౌడ్ మాట్లాడుతూ వెనకబడిన తరగతుల వారి కోసం ప్రత్యేకంగా కేటాయించిన మద్యం షాపులపై అగ్రవర్ణాల వారు దౌర్జన్యాలకు పాల్పడడం దురదుష్టకరమన్నారు. ఈ దౌర్జన్యాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి గౌడ సంఘ గౌరవాధ్యక్షుడు ఎ.శ్రీరాములుగౌడ్, నాయకులు కె.సత్యనారాయణగౌడ్, ఎ.రామయ్యగౌడ్, ఎ.రాంబాబుగౌడ్, పుత్తూరు గౌడ మద్యం షాపు లైసెన్స్ హోల్డర్ ఎ.నారాయణగౌడ్ పాల్గొన్నారు.

విద్యాదానం మహాదానం



జ్ఞాపికలు అందుకొన్న విద్యార్థులతో సేవా సమాజం సభ్యులు

పుత్తూరు: విద్యాదానం మహాదానమని పుత్తూరు ఉప విద్యాశాఖాధికారి మహేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మెయిన్ స్కూల్‌లో శ్రీసరస్వతి మాతా సాంఘిక సేవా సమాజం ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విలువతో కూడిన విద్యను అందిస్తున్న గురువులకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యా సామగ్రి అందుకున్న విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని అందించి పోత్సహిస్తున్న సేవా సంఘ పోత్సాహం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులతోపాటు జ్ఞాపికలు అందజేశారు. ఆరు మండలాలకు చెందిన 25 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 750 మంది విద్యార్థులకు రూ.3 లక్షలు విలువ చేసే విద్యా సామగ్రి పంపిణీ చేశారు.

కార్యక్రమంలో సేవా సమాజం సభ్యులు రవి, దొరస్వామి, ప్రభాకర్‌రాజు, పార్థసారథి, వినోద్ బాబు, సంతోష్‌బాబు, మాడా వెంకటరత్నం, రామ్మోహన్, జయచంద్ర, మోహన్‌రాజు, రవిశేఖర్ రెరడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

22న మామిడి రైతు మహా జనసభ

చిత్తూరు రూరల్ (కాణిపాకం): ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా ఈనెల 22న మామిడి రైతు మహాజనసభ నిర్వహిస్తున్నట్లు మామిడి రైతుల సంక్షేమ సంఘం నాయకులు ఉమాపతి నాయుడు తెలిపారు. చిత్తూరు నగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ఈ సభను ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు సంఘ సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. మామిడి రైతులు పాల్గొనాలన్నారు.

ఆర్టీఐ జిల్లా కార్యదర్శిగా జాకబ్



వెదురుకుప్పం: ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా కార్యదర్శిగా మండలంలోని బలిజమొండివెంగన పల్లె గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొత్తపల్లె జాకబ్‌ను నియమించినట్లు ఆ శాఖ జాతీయ అధ్యక్షుడు చంద్రమోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం నరసరావు పేటలో జరిగిన సమావేశంలో వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా గంగాధరనెల్లూరు అధ్యక్షుడిగా ఈశ్వరయ్యను నియమించినట్లు పేర్కొన్నారు. అనంతరం జాకబ్‌ను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జాకబ్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు ఆర్టీఐపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

ఆత్మీయ కలయిక

గంగాధరనెల్లూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990–1991 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను పాఠశాలకు తీసుకువచ్చి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. గురువులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

అందుబాటులో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

శ్రీరంగరాజపురం: మండలంలో కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్టలో రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని ఆదివారం తహశీల్దార్ లోకనాథపిళ్లై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రకృతి వ్యవసాయం పైనే ఎక్కువ ఆధారపడాల్సి వస్తుందన్నారు. వివిధ రకాల ధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు కూరగాయలు అందుబాటులో ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

దారి కల్పించాలని నిరసన

చిత్తూరు రూరల్ (కాణిపాకం): తమ కాలనీకి వెళ్లేందుకు రోడ్డు మార్గం లేదని, ప్రస్తుతం వెళ్తున్న దారిలో గుంత తవ్వేస్తున్నారని చిత్తూరు మండలం గువ్వకల్లు కొత్త కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు దారి సమస్య పరిష్కరించాలని కోరుతూ రోడ్డెక్కారు. గత ప్రభుత్వం పేదలుగా గుర్తించి 40 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందన్నారు. ఈ కాలనీకి కరెంటు సౌకర్యంతో పాటు నీటి వసతి కూడా కల్పించిందన్నారు. చిత్తూరు-తచ్చూరు ఏర్పాటుతో ఇప్పుడు దారి లేకుండా చేస్తున్నారన్నారు. నేషనల్ హైవే అధికారులు కూడా ఇన్నాళ్లు రోడ్డు ఉందని, సర్వీసు రోడ్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు లేదంటున్నారని వాపోయారు. అధికారులు స్పందించి దారి చూపాలని వారు వేడుకుంటున్నారు.

అశ్వవాహనంపై కోదండరాముడు

తవణంపల్లె: మండలంలోని టి.పుత్తూరులో వెలసిన కోదండరాముల దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి అశ్వవాహనంపై కోదండరాముడు కొలువుదీరి మాడవీధుల్లో ఊరేగారు. ఆలయంలో ఉదయం అర్చకుడు సీతారామ లక్ష్మణులు, ఆంజనేయస్వామికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఉభయదారులచే స్వామికి తిరుమంజనం పాలాభిషేకం చేయించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం ఉభయదారులచే ఊంజల్‌సేవ భక్తితో చేపట్టారు. ఉభయదారులు స్వామికి గజమాలలు, సుగంధ పరిమళ పుష్పాలతో పాటు పూజాసామగ్రి, పట్టువస్త్రాలు, ప్రసాదాలు ఊరేగింపుగా తీసుకొచ్చి సమర్పించారు. అర్చకులు అభిషేకం, పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

భక్తులకు అభయమిచ్చిన కోదండరాముడు

కోదండరాముల ఆలయంలో ఆదివారం రాత్రి అశ్వవాహనం సేవలు ఘనంగా నిర్వహించారు. ఉభయదారులు స్వామికి పూజా సామగ్రి, ప్రసాదాలు, సుగంధ పరిమళ పుష్పాలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామికి సమర్పించారు. అర్చకులు స్వామికి అభిషేకం, పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. విద్యుత్ దీపాలంకరణ, గజమాలలతో అలంకరించిన అశ్వవాహనంపై కొలువుదీరి భక్తులను కనువిందు చేశారు. సోమవారం ఉదయం తిరుమంజనం, పాలాభిషేకం, మధ్యాహ్నం మోహిని ఉత్సవం, సాయంత్రం వసంతోత్సవం, చక్రస్నానం నిర్వహించనున్నట్లు ఆలయ వంశపార్యంపర ధర్మకర్త సిద్దేశ్వర్‌రెడ్డి తెలిపారు. అదే రోజు రాత్రి శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాల ధ్వజావరోహణం, ఏకాంత సేవ నిర్వహిస్తామన్నారు.

గర్భవతికి కృపాలక్ష్మి ఆశీర్వాదం

శ్రీరంగరాజపురం: మండలంలోని పెద్దతయ్యూరు గ్రామంలో వైఎస్ఆర్ సీపీ యువ నాయకుడు శివ భార్య పవిత్ర సీమంతం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గర్భవతిని ఆశీర్వదించారు.

నేడు వైఎస్సార్‌సీపీ సమావేశం

గుడిపాల: మండలంలోని నరహరిపేట వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు గుడిపాల మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ప్రకాష్ తెలిపారు. కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో క్యూఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంటేషన్ రిలీజ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరు కావాలని ఆయన తెలిపారు.

కన్నుల పండువగా కల్యాణోత్సవం



శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం

పుత్తూరు: శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శ్రీగోవిందమాంబ కళ్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆదివారం మహతి ఆడిటోరియంలో జరిగిన కల్యాణోత్సవంలో పుత్తూరులోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్వాహకులు పట్టుపీతాంబరాలతో సారెను సమర్పించారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ కమిటీ ఉపాధ్యక్షుడు ఈశ్వరాచారి, నాయకులు మాధవాచారి, మురళి ఆచారి, వాసు ఆచారి, సుబ్రమణ్యం ఆచారి తదితరులు పాల్గొన్నారు.